## సీపీ కెమోరాలు ఏర్పాటు చేసుకోవాలి




**గుడ్లూరు శిఖరజనసాక్షి:**బంగారు నగలు విక్రయిస్తున్న దుకాణాల నిర్వహకులు తమ దుకాణాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గుడ్లూరు సీఐ నరేష్ కుమార్ అన్నారు. స్థానిక సర్కిల్ సీఐ కార్యాలయంలో బంగారు నగలు దుకాణాల నిర్వహకులతో గురువారం సీఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బంగారం ధరలు పెరగడం వలన దుకాణాలలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన వచ్చి వెళ్లే వారి కదలికలను గుర్తించవచ్చు అన్నారు. నగలు దుకాణాలు వద్ద అపరిచిత వ్యక్తులు కనబడిన,అనుమానాస్పదంగా తిరుగుతున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.నగలు దుకాణాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలన్నారు.వారికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎస్సై వెంకట్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిశోరి వికాసం-బాల బాలికలకు శిక్షణ



**గుడ్లూరు శిఖరజనసాక్షి:**స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కిశోర వికాసం -బాల బాలికలకు వేసవి శిక్షణా కార్యక్రమం పై మండల లెవెల్ నాలుగ వ కమిటీ సభ్యులకు సమీక్ష సమావేశం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కామేశ్వరి అధ్యక్షతన గురువారం జరిగింది అలాగే శుక్రవారం జరగబోయే నా అవసరాలు, మన సవాళ్లులో భాగంగా గ్రామాలలో,పాఠశాలల్లో,సమాజంలో,పిల్లలు ఎదుర్కొనే వ్యక్తిగత,సామూహిక అవసరాలు అర్థం చేసుకునే విధానం గురించి, కలిగే నష్టాల గురించి వివరించాలని ఎంపీడీఓ వై. వెంకటేశ్వరరావు తెలిపారు. పిల్లలందరిలో కూడాపై వాటి గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈరోజు మండల లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అందరూ కూడా సక్రమంగా ఈ కార్యక్రమం జరిగేటట్లు చూడాలన్నారు.కార్యక్రమం వివరాల గురించి సూపర్ వైజర్ కామేశ్వరి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎపీఓ వెంకటేశ్వర్లు.మండలం లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## పలువురు టీడీపీ నాయకులను పరామర్శించిన దివి రవీంద్రనాథ్



**కందుకూరు శిఖరజనసాక్షి:**కందుకూరు నియోజకవర్గం పరిధిలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులను దివి రవీంద్రనాథ్ బుధవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కంటికి ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా దివి రవీంద్రనాథ్ పరామర్శించారు.అలాగే వలేటివారిపాలెం మండలం,శాఖవరం గ్రామం మాజీ డీలర్ వడ్లమూడి రామకృష్ణ ఇటీవల మోకాలకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా; పరామర్శించారు.కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొత్తూరి సుధాకర్ ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకొని ఇంటిదగ్గరే విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు.దివి రవీంద్రనాథ్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల మల్లికార్జునరావు,ఉన్నం పాండురంగారావు, వడ్డెళ్ళ హరికృష్ణ,ముప్పురాజు శ్రీహరి, మోదడుగు వెంకటేశ్వర్లు,నీలిశెట్టి సుబ్రహ్మణ్యం, వడ్లమూడి శ్రీహరిరావు, కూరాకుల శ్రీనివాసరావు, దాచర్ల శ్రీనివాసరావులతో కలిసి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని రవీంద్రనాథ్ ఆకాంక్షించారు.



## వైసీసీ శ్రేణులను అణగదొక్కాలని చూస్తే రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతాం





నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండులో ఉన్న కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని పరామర్శించిన కాకాణి,సంజీవయ్య

**నెల్లూరు శిఖరజనసాక్షి:**వైసీపీ శ్రేణులను ఎంతగా అణగ దొక్కాలని చూస్తే,అంతకంటే రెట్టింపు ఉత్సాహంతో పైకిలేచి పోరాడుతామని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.అక్రమకేసులలో నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండులో ఉన్న మాజీ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబి) చైర్మన్,వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి గురువారం కాకాణి పరామర్శించారు.అనంతరం జైలు బైట కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అక్రమకేసుల పేరుతో సత్యనారాయణరెడ్డిని కక్ష పూరితంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.సత్యనారాయణ రెడ్డి జైల్లో ధైర్యంగా, ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.సత్యనారాయణ రెడ్డిని అక్రమ కేసులో అరెస్ట్ చేసిన తర్వాత, వరుసగా పీటీ వారెంట్లు జారీ చేస్తూ కుట్ర పూరితంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నెల్లూరు జిల్లాలో టీడీపీకి రాబోయే ఎన్నికల్లో పుట్టగతులు ఉండవని కాకాణి జోష్యం చెప్పారు.పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని కూటమి ప్రభుత్వం అరాచకాలు చేస్తోందని ధ్వజమెత్తారు.చంద్రబాబు ఎక్కడ కాలు పెడితే అక్కడ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని ఎద్దేవా చేశారు.సోషల్ మీడియా యాక్టివిస్టులు,యూట్యూబర్లు,విలేకరులను కూడా వదలకుండా కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందని తెలిపారు. సత్యనారాయణ రెడ్డిని మొదట ఒక కేసులో అరెస్ట్ చేశారు,ఆ వెంటనే రెండో పీటీ వారెంట్ ఇచ్చారు.తాజాగా ఎప్పుడో పాత కేసును తవ్వి తీసి,అందులో ఆయన పాత్ర ఉందని ఒక తప్పుడు కన్ఫెషన్ స్టేట్‌మెంట్ (నేరాంగీకార వాంగ్మూలం) సృష్టించి మూడో పీటీ వారెంట్ జారీచేసి బెయిల్ రాకుండా అడ్డుకో వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పావులు కదుపుతోందన్నారు. సత్యనారాయణ రెడ్డి వ్యవహారంపై ఇప్పటికే కింది కోర్టు నుంచి హైకోర్టు వరకు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, న్యాయపరంగా కూటమి వేధింపులను ఎదుర్కొంటామని పేర్కొన్నారు. కూటమి నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా మా వైఖరి మారదన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు.తప్పు చేసిన ఏఒక్క అధికారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు.భవిష్యత్తులో తప్పు చేసిన ప్రతి ఒక్కరూ తమ తప్పులకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని చెప్పారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాకు ఇచ్చిన గుండె ధైర్యంతో ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు.అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ రెడ్డిని గత రెండు నెలలుగా జైల్లో ఉంచి బెయిల్ రాకుండా అడ్డుకుంటూ సీడీ ఫైల్స్ సమర్పించకుండా అధికారులు జాప్యం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. జైల్లో సత్యనారాయణ రెడ్డి, జంకు,బెరుకు,లేకుండా ధైర్యంగా ఉన్నారని తెలియజేశారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఇంటూరి రాజేష్ జన్మదిన వేడుకలు





**కందుకూరు శిఖరజనసాక్షి:**కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులో గల ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఇంటూరి రాజేష్ కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.కేక్‌కట్‌చేసి రాజేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం కార్యక్రమంపై శిక్షణ





**వలేటివారిపాలెం శిఖర జనసాక్షి:**కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటి వారిపాలెం మండలం ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం కిషోర్ వికా సం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సీడీపీఓ కే.ఉషారాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోర బాలబాలికలకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ ద్వారా బాల బాలికలు మంచి అలవాట్లు సానుకూల దృక్పథం అలవర్చుకొని మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.మే 1నుంచి జూన్ 9 వరకు నిర్వహిస్తున్న కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం రెండు రోజులు మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చి అనంతరం గ్రామస్థాయి కమిటీ సభ్యుల ద్వారా 11 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాలబాలికలకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.వలేటివారిపాలెం మెడికల్ ఆఫీసర్ మంజు భార్గవి మాట్లాడుతూ లైంగిక ప్రత్యుత్పత్తి ఆరోగ్యం అంశంపై వివరించారు. పిల్లలు వ్యక్తిగత, సమూహ అవసరాలు సవాళ్లు అర్థం చేసుకోవడం,హెచ్ఐవి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ వై.శంకర్రావు,తహసీల్దారు పి.మధుసూదనరావు,ఈఓపీ మల్లికార్జునరావు,ఎంవి నారాయణరావు, ఏపీఎం కే నరేష్,మండల సమాఖ్య ప్రెసిడెంట్ జి జ్యోతి,సూపర్‌వైజర్ సునీత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**చుండిలో** కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలోని వలేటివారిపాలెం 2 సెక్టర్‌లో చుండి 2అంగన్‌వాడీ కేంద్రంలో పాఠశాల సంసిద్ధత కార్యక్రమం సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీడీపీ కే.ఉషారాణి ఎంఈఓ 2-ఎ మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఎలి మెంటరీ స్కూల్‌కి వెళ్ళబోతున్న పిల్లలకు అభివృద్ధిల వారీగా తల్లిదండ్రుల సమక్షంలో అసెస్మెంట్ నిర్వహించి,వారి యొక్క ప్రగతిని తల్లిదండ్రులకుతెలియ తెలియజేశారు.చుండి1,2 అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలందరికీ స్కూల్ రెడీనెస్ మేళ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.సునీత,అంగన్‌వాడీ వర్కర్స్ రాజలక్ష్మిజ్యోతి,కోటే శ్వరి,అరుణ చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



